సూర్య
ఉత్తరాంధ్ర
బుధవారం 20-9-2023 పేజీలు 18


## ఎన్నికలు సమీపిస్తున్న వేళ

# వైసీపీలో లోపించిన క్రమ'శిక్ష'ణ..!

-తూర్పు, దక్షిణం, ఉత్తరం, పశ్చిమంలో వర్గపోరు
-నేనే ఎమ్మెల్యే అభ్యర్థినంటూ ప్రచార జోరు -సమన్వయకర్తలున్నా.. ఇదే హెూరు -పట్టించుకోని అధినాయకత్వం



పి.ఎ.రావు
(సూర్య బ్యూరో-విశాఖపట్నం)

జమిలీ ఎన్నికలైతే ముందుగా... లేకుంటే ఎన్నికలకు మరో ఏడు నెలలు సమయముంది. ఎన్నికలు సమీపిస్తున్నా... వైసీపీలో మాత్రం క్రమ'శిక్ష'ణ కనిపిం చడం లేదు. ఓ పక్క టీడీపీ, జనసేన కలయికతో ఆ పార్టీల ప్రభావం కాస్త వుంటోందని రాజకీయ విశ్లేషకులు భావి స్తున్నారు. ఈ సమయంలో.. అన్ని నియోజ కవర్గాల్లో ఏకతాటి నడవాల్సిన పలువురు నాయకులు ఎవరికివారు 'నేను ఎమ్మెల్యేను.. నాదే అసెంబ్లీ టిక్కెట్' అంటూ ప్రచారం చేసుకుంటూ.. క్షేత్ర స్థాయి ప్రజల చెంత వైసీపీని సందిగ్ధంలో పడేస్తున్నట్టు తెలుస్తోంది. దాదాపుగా ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ దాదాపు తొమ్మిది నియోజకవర్గాల్లో సందిగ్ధ పరిస్థితి నెలకొన్నట్టు తెలుస్తోంది. తూర్పు, దక్షిణం, ఉత్తరం, పశ్చిమంతో పాటు పాడేరు, అరకు, పాయకరావుపేట, అనకాపల్లి, చోడవరం



(మిగతా 2వ పేజీలో)

# గతం కంటే మిన్నగా పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు

-సామాన్య భక్తుల సంతృప్తే ముఖ్యం-రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ

**విజయనగరం బ్యూరో, సెప్టెంబరు 19, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్రప్రజల ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవాలను అక్టోబరు 30,31 తేదీల్లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. అమ్మవారి ఉత్సవాల నిర్వహణపై కలెక్టరేట్ ఆడిటోరియంలో వివిధ శాఖల అధికారులతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ, ప్రతీఏటా పైడితల్లి అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని చెప్పారు. ఈ సారి కూడా గతం కంటే మిన్నగా ఉత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని, గతంలో చోటుచేసుకున్న చిన్నచిన్న లోపాలు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. ఈ ఏడాది కూడా విజయనగరం ఉత్సవాలను (మిగతా 2వ పేజీలో)




## కొనసాగుతున్న

# టీడీపీ నిరసన దీక్షలు

-మహిళలు ఘటాల పూజతో మొక్కులు
-చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసన



పార్వతీపురం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయిన నాటినుండి టిడిపి శ్రేణులు నిరసనగలం వినిపిస్తూనే (మిగతా 2వ పేజీలో)

## తెరవెనుక సూత్రధారులతో

# గాజువాకలో అక్రమ నిర్మాణాల జోరు!

కళ్ళు మూసుకున్న 'గ్రేటర్' టౌన్‌ప్లానింగ్ యంత్రాంగం
సచివాలయం ప్లానింగ్ అధికారులపై ఒత్తిడి చేస్తుందెవరు?

**గాజువాక, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 71 వ వార్డు సచివాలయం పరిధిలో ఉన్న కుంచు మాంబ కాలనీలో అనుమ తులు లేని నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఈ నిర్మాణానికి స్థానిక రాజకీయ నాయకులు అండ దండలతో నిర్మిస్తున్నారని (మిగతా 7వ పేజీలో)








# వైసీపీలోలోపించిన క్రమ'శిక్ష'ణ..!

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గాల్లో ఉన్నప్పటికీ... అత్యధికంగా మాత్రం తూర్పు, దక్షిణం, పశ్చిమంలో నేనే వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థినంటూ పలువురు ప్రచారం చేసుకుంటున్నారు. ఓ పక్క ఆయా నియోజకవర్గాల్లో సమన్వయకర్తలున్నప్పటికీ... ఆయా సమన్వయకర్తలు, ఎమ్మెల్యేలతో సంబంధం లేకుండా... వైసీపీ పట్ల ప్రజల్లో సందిగ్ధ పరిస్థితిని తీసుకొనివస్తున్నట్టు ,తెలుస్తోంది. ఓ పక్క టీడీపీ, జనసేన పార్టీలు కలయిక ప్రభావం కాస్త వైసీపీపై వుంటుందనే వాదన బలంగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో వైసీపీ పరంగా.. ఆ పార్టీలో ఇటువంటి పార్టీ ఉల్లంఘన కార్యక్రమాలపై దృష్టిసారించాల్సిన అవసరముందనే వాదన వినిపిస్తోంది. తూర్పు నియోజకవర్గంలో కొత్తగా విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణను సమన్వయకర్తగా నియామకం చేసినప్పటికీ.. ఆ నియోజకవర్గంలో మాజీ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, ఎమ్మెల్సీ వంశీకృష్ణలు తనదైన శైలిలో తమ ప్రచారాన్ని ఉధృతం చేసినట్లు తెలుస్తోంది. ఇదే విధంగా దక్షిణ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పార్టీ ఇమేజ్‌ను పెంచుకొనేక్రమంలో... వివిధ కార్యక్రమాలతో ప్రజల్లో వుంటున్నా.. ఆయనకు వ్యతిరేకంగా ఇద్దరు నాయకులు మాత్రం పలు కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఇద్దరిలో ఒకరికి ఇప్పటికే అధిష్టానం నుంచి హెచ్చరికలు జారీఅయినా.. ఫలితం కనిపించలేదు. ముస్లీం వర్గానికి చెందిన మరోనేత తీరుకూడా అదే విధంగా కొనసాగుతోంది. రెండు పర్యాయాలు వాసుపల్లిని ఎమ్మెల్యేను చేశారని... ఈ సారి మాత్రం పార్టీ తరుపున తనను ఎమ్మెల్యేగా గెలిపించాలంటూ రోడ్డెక్కారు. ఈ పరిణామాలను చూస్తుంటే ఆయా నియోజకవర్గం పరిధిలోని పలు వార్డుల్లో ప్రజలు గందరగోళానికి గురువుతున్నట్టు తెలుస్తోంది. ఉత్తర నియోజకవర్గంలో కూడా చాపకింద నీరులా ఇద్దరు నాయకులు ప్రచారం చేసుకుంటున్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్లు తమవే అంటూ చెప్పుకుంటున్నారు. మరోపక్క సమన్వయకర్తగా కొనసాగుతున్న రా'రాజు' జోరు ఇటీవల తగ్గిందనే వాదన బలంగా వినిపిస్తోంది. రా'రాజు' స్పీడ్ తగ్గడం వెనుక అతివిశ్వాసం కొట్టిచ్చినట్లు కనిపిస్తోందనే వాదన వినిపిస్తోంది. పశ్చిమ నియోజకవర్గంలో ముగ్గురు నాయకులు తమదే అసెంబ్లీ టిక్కెట్ చెప్పుకుంటున్నప్పటికీ... ఇందులో ఓ మాజీ మాత్రం క్షేత్ర స్థాయి ప్రజలను సందిగ్ధతకు గురిచేస్తున్నట్టు తెలుస్తోంది. పాయకరావుపేట, అనకాపల్లి, పాడేరు, అరకు నియోజకవర్గాల్లో మరిచెప్పనవసరం లేదు. ఎవరికివారు వ్యక్తిగత ప్రచార జోరు కాస్త తక్కువగా వున్నా... క్యాడర్‌తో పాటు ప్రజలను కూడా గందరగోళానికి గురిచేస్తున్నట్టు తెలుస్తోంది. పార్టీని పటిష్టం చేసేందుకు ఏకతాటిపై నడవాల్సిన నేతలు.. స్వార్థ రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని ఎవరికివారు యమనాతీరుగా వ్యవహరిస్తున్నారు. క్షేత్ర స్థాయి ఓటర్లను అయోమయ పరిస్థితికి గురిచేస్తున్నారనే వాదన వినిపిస్తోంది.

**కానరాని క్రమ'శిక్ష'ణ..!**

వైసీపీలో ఓ విధంగా చెప్పాలంటే.. క్రమ'శిక్ష'ణ లోపించిందని చెప్పాలి. ఎవరికివారు యమనాతీరుగా వర్గపోరు ఆజ్యంపోస్తున్నా... అధినాయకత్వంలో మాత్రం చలనం లేదనే వాదన వినిపిస్తోంది. ఓ పక్క టీడీపీ, జనసేన కలయికతో వైసీపీపై వుండే వ్యతిరేక ఓట్లు చీలే అవకాశముండదనే వాదన వుంది. ఈ నేపథ్యంలో... వైసీపీలో వర్గపోరుకు ఫుల్‌స్టాప్ పెట్టి... దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించాల్సిన అవసరముంది. ఆ చర్యలు చేపట్టకుండా... పార్టీ పట్ల ప్రజల్లో గందరగోళానికి గురిచేస్తున్న పలువురు నేతల పట్ల ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడంలేదని వైసీపీలో పలువురు నేతలు వివరిస్తున్నారు. పార్టీలో వుంటూ పశ్చిమ నియోజకవర్గంలో విపక్ష పాత్ర వహిస్తున్న ఇద్దరు నేతలపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఆ నాయకులను సస్పెండ్ చేసింది. అయితే... ఆ నేతలతో మాత్రం వైసీపీలో వున్న కొందరు 'పెద్ద' నేతలు సఖ్యతగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. ఇదిలావుండగా... మరికొన్ని నియోజకవర్గాల్లో పార్టీకి చెడ్డపేరు తెస్తూ.. ఆ పార్టీ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ... వర్గపోరు కొనసాగిస్తున్న నేతలపై చర్యలు తీసుకోకపోవడం వెనుక పరిణామాలను పరిశీలిస్తే.. నడిపించే 'పెద్ద' నాయకుల్లో అతివిశ్వాసముందనే వాదన వినిపిస్తోంది. పెద్దలకు అతివిశ్వాసమున్నా... తిరుగుబాటు చేసే విధంగా వ్యవహరిస్తున్న పలువురు నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలనే వాదన వినిపిస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కఠిన నిర్ణయాలు తీసుకోకపోతే... ఇదే ధోరణికి మరికొంతమంది సిద్ధమయ్యే అవకాశముందంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఇందిరా నగర్-2లో ఘనంగా వినాయక ఉత్సవాలు...

మద్రిపాలెం మేజర్ న్యూస్: విశాఖ ఉత్తర నియోజకవర్గం 48 వ వార్డు ఇందిరానగర్ రెండు లో శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి పంచమ రాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలు బొట్ట వెంకటరమణ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏడాది వినాయక ఉత్సవాలు అతి ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా పన్నెండు అడుగుల మహా గణపతి విగ్రహాన్ని ప్రతిష్టంచామని తెలిపారు. ఈ ఉత్సవాలలో గురువారం సాయి భజన మండలి చేత భజన, గరిడి కార్యక్రమలు ఉంటాయని, శుక్రవారం హోమం, శనివారం అనుపు కార్యక్రమాలు ఉంటాయని కమిటీ సభ్యులు తెలిపారు.

# గతం కంటే మిన్నగా పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ నెల 29న వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఆలయ కమిటీ ప్రతినిధులు, జీవితకాల సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి, వారందరి అభిప్రాయాలను తెలుసుకొని, ఉత్సవ నిర్వహణకు ఒక ప్రణాళికను తయారు చేయాలని మంత్రి ఆదేశించారు. ఉత్సవాల నిర్వహణకు చుట్టుప్రక్కల జిల్లాలనుంచే కాకుండా, ఇతర రాష్ట్రాల నుంచి కూడా వేలాదిమంది భక్తులు తరలివస్తారని, వారందరినీ దృష్టిలో పెట్టుకొని తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి అధికారి అమ్మవారి ఉత్సవాన్ని తమ వ్యక్తిగతమైన కార్యక్రమంగా భావించాలని, సామాన్య భక్తుల సంతృప్తే లక్ష్యంగా ఏర్పాట్లు ఉండాలని మంత్రి కోరారు. డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, ఈ ఏడాది కూడా ఇంతకుముందు కంటే వైభవంగా పైడితల్లి అమ్మవారి ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కోరారు. అమ్మవారి ఆలయ అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే ఆలయం తూర్పువైపు షాపులను తొలగించడం జరిగిందని, ఉత్సవాలకు ముందే పశ్చిమవైపు కూడా తొలగిస్తామని చెప్పారు. గత ఏడాది సిరిమానోత్సవం కొద్దిగా ఆలస్యం అయ్యిందని, ఈ సారి అది జరగకుండా ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సిరిమానోత్సవం అనంతరం కోట వద్ద పులివేషాల పోటీ, రాజీవ్ స్టేడియంలో బాణాసంచా కాల్చడం జరుగుతుందని చెప్పారు. విఐపిల తాకిడి కారణంగా సామాన్య భక్తులు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. వీలైనంత వరకు సోమవారం నాటికే విఐపిల దర్శనాలు పూర్తి చేసుకుంటే, మంగళవారం నాడు ఇబ్బందులు ఉండవన్నారు. విఐపిలతో పాటు పెద్ద సంఖ్యలో వారి అనుచరులు ఆలయంలోకి ప్రవేశిస్తుండటంవల్ల భక్తుల దర్శనాలకు ఇబ్బంది కలుగుతోందని, దీనిని నియంత్రించాలని సూచించారు. ఈ ఏడాది కూడా విఐపి పాస్‌లను రద్దు చేయాలని, సామాన్య భక్తులు దర్శనానికి ఇబ్బంది పడకుండా చూడాలని కోలగట్ల కోరారు. జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, విఐపిల దర్శనాల సమయంలో కూడా సామాన్య భక్తుల దర్శనాలు కొనసాగేలా చూడాలని కోరారు. దీనివల్ల సాధారణ భక్తులకు ఎటువంటి ఇబ్బందీ వాటిల్లదని అన్నారు. సిరిమానును తీసుకువచ్చి, సిద్ధం చేసే ప్రక్రియలో అన్ని శాఖల మధ్యా సమన్వయం ఉండాలని, జాప్యం జరగకుండా చూడాలని సూచించారు.ఈ సమావేశం అనంతరం మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడి, ఉత్సవ ఏర్పాట్లను వివరించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్‌పి దీపిక, ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు, మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యుటీమేయర్ లయా యాదవ్, డిఆర్‌ఓ ఎస్‌డి అనిత, పైడితల్లి అమ్మవారి ఆలయ ఇఓ సుధారాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# అదనపు కట్నం కోసం ఎన్ఆర్ఐ మోసం

విశాఖపట్నం, సెప్టెంబర్ 19: విదేశాల్లో ఉంటూ మోసాలకు పాల్పడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ అధికమైపోతోంది. తనకు మంచి ఉద్యోంతో పాటు భారీ ఆస్తులు కూడా ఉన్నాయని నమ్మబలుకుతూ పెళ్లి చేసుకుని ఆపై మోసానికి పాల్పడిన ఓ ఎన్ఆర్ఐ ఉదంతం ఆలస్యంగా వెలుగు చూసింది. తీరా చూస్తే అక్కడి ఉద్యోగం చాలా చిన్నదని, వారికున్న ఆస్తులు కూడా పెద్దగా ఏమీ లేకపోయినా ఉన్నట్టు చూపించినట్టు పోలీసుల విచారణలో తేలింది. బాధితులు తెలిపిన వివరాలి ఉన్నాయి. అక్కయ్యపాలేనికి చెందిన పెంటకోట రూహిత సాయితో ఫిబ్రవరి 11, 2022న శీలానగర్‌కు చెందిన రాపేటి మోహన్ వంశీ (30)కు పెద్దల మధ్య వివాహం జరిగింది. పెళ్లి సమయంలో భారీగా లాంఛనాలు ఇచ్చుకున్న రూహిత తల్లిదండ్రులకు వివాహం అనంతరం మరింత అదనపు కట్నం కావాలంటూ మోహన్ వంశీ తల్లిదండ్రులు రాపేటి నూక వెంకట సత్యనారాయణ, రమణ మంగలక్ష్మితో పాటు అక్క, బావ కాండ్రేగుల ప్రసన్న, వెంకట అప్పారావు, వంశీ సోదరుడు దేవి రమణరాజు నుంచి ఒత్తిళ్లు అధికమయ్యాయి.

భారీ జీతం పేరిట మోసం:వంశీకి అబుదాభీలో భారీ వేతనం వస్తోందని, ఆస్తిపాస్తులు కూడా అధికంగానే ఉన్నాయంటూ వారి కుటుంబ సభ్యులంతా నమ్మబలికారు. అంతేకాకుండా అధిక జీతం ఉంటేనే పర్మినెంట్ వీసా వస్తుంది కానీ, అదేమీ లేకుండానే వంశీ తన భార్యను విదేశాలకు రమ్మని పిలిచాడు. దీంతో విజిటింగ్ వీసాపైనే ఆమె అబుదాభీ వెళ్లి అక్కడ కూడా వంశీ చేతిలో మోసపోయింది. ఆయనకున్న ఉద్యోగం కూడా చిన్నదే. చెప్పినంత జీతం కూడా రావడం లేదని గుర్తించింది. దీంతో ఆయన తప్పు బయటపడుతుందని తెలుసుకుని వంశీ ఆమెను ఇండియాకు పంపించేశాడు. పాటు 34ఐపీసీ సెక్షన్లు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు మొదలెట్టారు. అంతేకాకుండా జాతీయ మహిళా కమిషన్‌ను కూడా బాధితురాలు ఆశ్రయించగా, తక్షణమే వంశీ కుటుంబ సభ్యులపై చర్యచలు చేపట్టాలంటూ అప్పటి పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్మకు మహిళా కమిషన్ ఆదేశించింది. ఇదిలా ఉంటే తనను అన్ని విధాలా వంశీ, ఆయన కుటుంబ సభ్యులు మోసం చేశారంటూ రూహిత ఫిర్యాదు చేయడంతో వంశీపై సీఐడీ లుక్ అవుట్ నోటీస్ జారీ చేసింది. పాస్‌పోర్ట్ రద్దుకు కూడా దరఖాస్తు చేయించింది. ఇంత జరుగుతున్నా వంశీ తల్లిదండ్రుల్లో కూడా చలనం రాలేదు. తనను మానసింకంగా, శారీరకంగా హింసించిన వంశీ, ఆయన కుటుంబ సభ్యులపై తక్షణమే చర్యలు చేపట్టాలని రూహిత అందర్నీ వేడుకుంటోంది.

# కొనసాగుతున్నటీడీపీ నిరసన దీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారు. పార్టీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలు మండల కేంద్రాలలో టిడిపి నాయకులు శ్రేణులు, విభిన్న రీతులలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలనను ఆక్షేపిస్తూ నిరసనలను తెలియజేస్తున్న సంగతి తెలిసిందే. అన్నిచోట్ల రిలే నిరాహార దీక్షలు నేటికీ కొనసాగుతున్నాయి. చంద్రబాబు నాయుడు ను అక్రమంగా కేసుల్లో ఇరికించి జైలు రిమాండ్ కు పంపిన జగన్మోహన్ రెడ్డి గద్దె దిగాలని అలాగే చంద్రబాబు నాయుడు ఆరోగ్యం నిలకడగా ఉండి ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకూడదని పలుచోట్ల టిడిపి నాయకులు పూజలను మొక్కుబడులను తీరుస్తుండటం కనిపించింది. మంగళవారం ఉమ్మడి విజయనగరం జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి తెలుగుదేశం పార్టీ అగ్రనాయకత్వం విజయనగరం పట్టణంలోని రాజు గారి బంగ్లా నుండి కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు పెద్ద ఎత్తున పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ కిమిడి నాగార్జున ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ బాధ్యులు గుమ్మడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్సీ పార్టీ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు కే నాయుడు,కోళ్ల లలిత కుమారి, బంధు దేవ్, లతోపాటు పార్వతీపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బోనెల విజయచంద్ర తదితరులు పాల్గొన్నారు. పాదయాత్రలో భాగంగా ముందుగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులు అర్పించారు.అనంతరం కన్యకా పరమేశ్వరి కోవెలలో ప్రత్యేక పూజలు చేపట్టి చంద్రబాబు నాయుడుకు ఆరోగ్యం నిలకడగా ఉండాలని నిరపరాధిగా బయటకు రావాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు. పార్వతిపురం పట్టణం అడ్డాపు సెలవద్దా పార్టీ ఇంచార్జ్ ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు గొట్టాపు వెంకట్ నాయుడు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షను చేపట్టారు.

**మహిళలు బోనాలతో మొక్కులు తీర్చిన వైనం.....**

అన్యాయంగా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి రిమాండ్ కు పంపిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలనకు చరమాంకం పలకాలని అలాగే పెట్టిన కేసులు నిరాధారంగా భావించి అధికారులు చంద్రబాబు నాయుడును నిరాపరాధిగా విడిచి పెట్టాలని కోరుకుంటూ పాలకొండ నియోజకవర్గం సీతంపేట మండలం పరిధిలో అధిక సంఖ్యలో గిరిజన మహిళలు ముక్కిడి పోలమ్మ తల్లికి ఘటాలు చాలించి మొక్కులు తీర్చుకున్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకురాలు పడాల భూదేవి ఆధ్వర్యంలో సీతంపేట మండలం పులిపిట్టి గ్రామపంచాయతీ పరిధిలో వ్యాలసియున్న శ్రీ శ్రీ ముక్కుడు పోలమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టడం కనిపించింది. ముందుగా పులిపుట్టి గ్రామం నుండి ఆ పార్టీ మండల కన్వీనర్ తోట ముఖలింగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గిరిజన మహిళలు ఘటాలను తలపై ఉంచి పాదయాత్ర జరిపి అమ్మవారి కోయిల వద్ద ప్రత్యేక పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజకీయ కక్షల సాధింపులో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమ అధినేత చంద్రబాబు నాయుడు పై మోపిన కేసులు నిరాధారంగా రుజువు కాబడి తమ నేత నిరాపరాధిగా బయటకు రావడం ఆ తల్లి దీవెనలు చంద్రబాబు నాయుడు పై ఉండి ఆరోగ్యం నిలకడగా ఉండాలని పూజలు చేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సవరభాజన్న, మాజీ ఎంపీపీ సబర్ కుంపి నాయకులు సబర్ మంగయ్య బిడ్డకు రామకృష్ణ బిడ్డిక జయలక్ష్మి సంధ్యారాణి అధిక సంఖ్యలో గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మీతోనే మేము..

చీపురుపల్లి, సెప్టెంబర్ 19:(మేజర్ న్యూస్):టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చీపురుపల్లిలో టీడీపి మహిళ నేతలు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. మంగళవారం విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షులు, చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కిమిడి నాగార్జున చంద్రబాబుకు పోస్టు కార్డుల ద్వారా సందేశం పంపారు. చంద్రన్న యోగక్షేమాలు కోరుతూ ఉత్తరాన్ని రాజమండ్రి సెంట్రల్ జైలు చిరునామాకు పంపించారు. ఆయనకు తామంతా అండగా ఉంటామని.. క్షేమంగా, ధైర్యంగా ఉండాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. కేవలం రాజకీయ కక్షతో తమ అధినేతను అక్రమంగా అరెస్ట్ చేశారని తెలిపారు. ఆయన నిప్పులాంటి వారని.. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడూ చిన్న ఆరోపణలు కూడా రాలేదని గుర్తు చేశారు.ఈ దీక్ష లో మాజీ ఎంపీపీ రౌతు కాంతమ్మ,పిళ్ళా కృష్ణ వేణి,మీసాల హైమావతి,ముల్లు రమాదేవి, దన్నాన సత్యవతి,వెంపడాపు అన్నపూర్ణ, అరతి సాహు,మీసాల నాగమణి,లెంక రాధ,బడిగంటి కృష్ణ వేణి, మీసాల జోత్స్న, శనపతి వెంకటరత్నం, కుమారి, సంతోషి,మంత్రి కాంతమ్మ,గడి రమణమ్మ,మీసాల సత్యవతి, మీసాల జయమ్మ,మీసాల శ్రీదేవిచింతపల్లి రమణమ్మ,యడ్ల ఆదిలక్ష్మి,దుక్క సత్యవతి,మీసాల కాంతమ్మ, మీసాల స్వాతి,పద్మ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో రౌతు కాము నాయుడు, దన్నాన రామచంద్రుడు,ముల్లు రమణ, గవిడి నాగరాజు, రౌతు నారాయణ రావు, మహంతి అప్పల నాయుడు,శనపతి శ్రీనివాస రావు, సప్ప సూరప్పడు, మీసాల నవీన్, బాణాన రామకృష్ణమ నాయుడు, కెల్ల రామారావు, దుగ్గు మల్లేశ్వర రావు,దన్నాన సూం ప నాయుడు, శ్రీధర్,కాశీ, త్రినాధ్, వాసు, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ కు పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టిన మీసాల గీత

విజయనగరం టౌన్ సెప్టెంబర్ 19(మేజర్ న్యూస్ ):తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పై అక్రమ అరెస్టుకు నిరసనగా పోస్ట్ కార్డు పై "మేము సైతం బాబుతో నేను మీసాల గీత" అని లోగో తో పోస్ట్ కార్డ్ ను ప్రస్తుతం తాత్కాలికంగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు స్నేహ బ్లాక్-సెంటర్ జైల్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా, పిన్ నెంబర్ 533 101 అడ్రస్ కు పంపే కార్యక్రమము ను ప్రారంభిం చారు. పార్టీ ఆదేశాల మేరకు వివిధ డివిజన్లోని, గ్రామాల్లోని రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఫుల్ బాగ్, మంగలవీధి కాలనీ ఫుల్ బాగ్, ఇప్పిలి వీధి, కాటవీధి, పుచ్చల వీధి, నాగ వంశ వీధి, 22వ డివిజన్ , గాజులరేగ, 31 వ డివిజన్, ధర్మపురి, దుప్పాడ మొదలగు ప్రాంతాలలో కార్యకర్తలకు మద్దతు తెలుపుతూ కార్యకర్తల నుండి పోస్ట్ కార్డ్ లపై సంతకాల సేకరణ చేశారు.అనంతరం శ్రీనివాస కాలేజీలో ఉన్న



విద్యార్థులతో సంతకాలు సేకరణ,పోస్ట్ కార్డులు పై సంతకాలు సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. 40వ డివిజన్లో రిలే నిరాహార దీక్ష చేస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు శిబిరం వద్దకు మీసాల గీత చేరుకొని ఐదు గంటలకు ప్రాంతంలో వాళ్లకు చెరుకు రసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కెల్ల సూరిబాబు, సుంకరి విజయలక్ష్మి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి దాట్ల రవిరాజు, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి మాడుగుల భాను ప్రకాష్,అంబళ్ళ సూర్య ప్రకాష్, సుంకరి శ్రీను గోగుల ప్రణయ్, రవి, రెడ్డిపల్లి ప్రసాద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గంటా పొలినాయుడు, నడుపూరు రాంబాబు,తొండ్రో తు అప్పలనాయుడు, సాయి, ఆర్.ఎం.పి.డాక్టర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి ఇంట్లో భారీ చోరీ

రాజాం, సెప్టెంబర్ 19. మేజర్ న్యూస్:విజయనగరం జిల్లా రాజాం వాసవి నగర్లోని ఓ ఉపాధ్యాయుడి ఇంట్లో భారీ చోరీ జరిగింది. సుమారుగా 20 తులాల బంగారం, రెండు లక్షల రూపాయల నగదును దుండగులు చోరీ చేశారు. వివరాల్లోకి వెళ్తే రాజాం పట్టణ పరిధి వాసవి నగర్లో నివాసం ఉంటున్న గద్దు వెంకటరమణ వినాయక చవితి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ఉదయం జి శిగడాం మండలం ఎందువ గ్రామానికి వెళ్లారు. కుటుంబ సభ్యులు తిరిగి మంగళవారం ఉదయం ఇంటికి వచ్చి చూసే సరికి



ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలు తెరిచి ఉండటం గమనించారు. ఇంటిలో ఉన్న 20 తులాల బంగారం, రూ. 2 లక్షలు నగదు అపహరణకు గురైనట్లు గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి ఇంట్లోకి చొరబడి ఈ దొంగతనం చేసి ఉంటారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయంపై రాజం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం పట్టణ సి.ఐ రవి కుమార్ క్లూస్ టీమ్ తో వచ్చి పరిశీలించారు.

# చంద్రబాబు క్షేమంగా తిరిగి రావాలని గణపతికి పూజలు అన్నదానం

బాడంగి. సెప్టెంబర్ 19. మేజర్ న్యూస్:మండలంలో గల లక్ష్మీపురం గ్రామపంచాయతీ మధుర గ్రామమైన ఎరుకల పాకల గ్రామంలో సోమవారం టిడిపి పార్టీ ఎస్ టి సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు ఆ



గ్రామ సర్పంచ్ పాలవలస పార్వతి లు ఆధ్వర్యంలో ఆ గ్రామ ఎస్టీ కులస్తులందరూ కలిసి వినాయక చవితి సందర్భంగా టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మరియు కడిగిన ముత్యములా క్షేమంగా తిరిగి రావాలని కోరుతూ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు మంగళవారం గ్రామస్తులంతా కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు చుట్టుపక్కల గ్రామస్తులు భారీ సంఖ్యలో వచ్చి భోజనాలు చేశారు ఈ సందర్భంగా పాలవలస గౌరు మాట్లాడుతూ చంద్రబాబు క్షేమంగా తిరిగి రావాలని రాష్ట్రాన్ని అరాచక పాలన నుండి రక్షించాలని వచ్చే ఎన్నికల్లో టిడిపి పార్టీ అధికారంలోకి రావాలని వినాయకుడిని కోరుతూ గ్రామస్తులమంతా ప్రత్యేక పూజలు అన్నదానం నిర్వహించినట్లు ఆయన తెలిపారు ఈరోజు ఉదయం నాతో కలిసి బాడంగి మండలం టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ బి త్రినాధ కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి లక్ష్మీ ఆర్నపల్లె అచ్యుతరావు, సింహాల రాజు. తదితరులు చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ విజయ నగరం వెళ్లి పైడితల్లి అమ్మవారిని దర్శించుకొని ప్రజల మనిషి నిత్యం ప్రజల



కోసం శ్రమించే నారా చంద్రబాబు త్వరగా బయటకు వచ్చి తిరిగి ప్రజలతో మమేకం కావాలని పైడితల్లి అమ్మవారికి అభిషేకం చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఈ ప్రభుత్వానికి మంచి

# జగన్ నిరంకుశపాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

### జనసేన నేత గురాన అయ్యలు

విజయనగరం టౌన్ సెప్టెంబర్19(మేజర్ న్యూస్): జగన్ నిరంకుశపాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందామని ప్రజలకు జనసేన గురాన అయ్యలు పిలుపునిచ్చారు.చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి నాయకులు విజయనగరం నియోజకవర్గంలో అన్ని వార్డుల్లో , గ్రామాల్లో చేపట్టిన నిరసన దీక్షలకు జనసేన పార్టీ తరుపున సంఘీభావం తెలియజేశారు.ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ వైసీపీ ప్రతీకార చర్యకు నిదర్శనమన్నారు.రాజ్యాంగాన్ని, చట్టాలను ఉల్లంఘించే ఏపీ సీఎం జగన్ పూర్తిగా అవినీతి బురదలో కూరుకుపోయి, మిగతా అందరిపైనా బురద జల్లుతున్నారని అన్నారు.జగన్ వికృత చేష్టలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.అవినీతి మరక లేని పవన్కల్యాణ్పై నోటికి వచ్చినట్లు మాట్లాడితే తరిమితరిమి కొడతామని హెచ్చరించారు.రాష్ట్ర ప్రజానీకానికి సొంత డబ్బు వెచ్చించి సేవ చేస్తున్న నాయకుడు పవన్ కళ్యాణ్ ఒక్కరే అని స్పష్టం చేసారు.మహిళా రిజర్వేషన్ బిల్లు కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడం, ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంట్



సమావేశాల్లో ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని అన్నారు.ఈ బిల్లు చట్టసభల్లోనూ ఆమోదం పొందితే ఖచ్చితంగా రాజకీయంగా మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. విజయనగరం నియోజకవర్గం మహిళా ప్రజా ప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు.కార్పోరేషన్ లో బీసీ మేయర్ కి ఇస్తున్న విలువ ఏమిటో ప్రజలందరూ గమనించాలన్నారు. అలాగే వైద్య కళాశాల ప్రారంభోత్సవ శిలాఫలకం పై స్థానిక టీడీపీ మహిళ కార్పొరేటర్ పేరు లేకపోవడం శోచనీయమన్నారు.విజయనగరం పట్టణంలో రోడ్డు విస్తరణ కు న్యాయపరమైన చిక్కులు తొలగిపోయినా...రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయకపోవడం దారుణమన్నారు.పైడిమాంబ జాతరకి రోడ్డు మరమ్మతులకు మున్సిపల్ కార్పొరేషన్ నుండి నిధులు కేటాయించి...తూతూమంత్రంగా పనులు చేపట్టి దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.వైకాపా పాలకుల మాటలకు, చేతలకు పొంతన ఉండదన్నారు.ఈ కార్యక్రమంలో డి.రామచంద్రరాజు, కాటం అశ్వని,మాతా గాయిత్రి, , లక్ష్మి, జ్యోతి,చక్రవర్తి,ఎల్. రవితేజ,పిడుగు సతీష్ ,రవీంద్ర, నారాయణరాజు, అడబాల వేంకటేష్ , ఎమ్ .పవన్ కుమార్ , వజ్రపు నవీన్ కుమార్, పృథ్వీ భార్గవ్, అభిలాష్ , సయిద్ బొకారి,సాయి, దుర్గారావు,సురేష్ కుమార్, హిమంత్ కుమార్ , నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ పనులు పరిశీలిస్తున్న ఎంపీపీ సురేష్...

వంగర సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్)స్థానిక ఎంపీడీఓ ఆఫీస్ దగ్గర నూతనంగా నిర్మిస్తున్న బస్ సెల్టర్ పనులను మంగళవారం నాడు ఎంపీపీ ఉత్తరవల్లి. సురేష్ ముఖర్జీ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ ప్రతినిధి కనగల పారి



## మహిళా రిజర్వేషన్ బిల్లు పట్ల జెడ్పీ చైర్మన్ హర్షం

విజయనగరంటౌన్ సెప్టెంబర్19(మేజర్న్యూస్):ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వివిధ కార్పొరేషన్ పదవులలో, పార్టీ పదవులలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం నేడు దేశానికే ఆదర్శవంతంగా నిలిచిందని విజయనగరం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. నేడు పార్లమెంట్ లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు మహిళా సాధికారతకు ఎంతగానో కృషి చేస్తూ సంక్షేమ పథకాల్లో మహిళల కే పెద్దపీట వేసిన మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## దివ్యాంగులకు ప్రత్యేక అన్నదాన కార్యక్రమం



పూసపాటిరేగ : నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని కోనాడ కూడలి సమీపంలో ఉన్న క్యాంపస్ ఛాలెంజ్ లో దివ్యాంగులకు జెసిఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈఅన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అప్పలనాయుడు తనయుడు మణిదీప్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. దివ్యాంగుల కష్టసుఖాలను అడిగి తెలుసుకోవడమే కాకుండా వారికి అందుతున్న సదుపాయాల అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ పతివాడ అప్పలనాయుడు, పుప్పాల లక్ష్మీనారాయణ, బొల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ను విజయవంతం చేయాలి



బొబ్బిలి: సెప్టెంబర్ 19(మేజర్ న్యూస్):జగనన్న ఆరోగ్య సురక్ష యోజన పథకం ను విజయవంతం చేయాలని ఎంపిడిఓ రవికుమార్ తెలిపారు.ఈ మేరకు మండలంలోని కారాడ గ్రామంలో మంగళవారం సచివాలయంలో జగనన్న సురక్ష యోజన పథకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్యం పై వివరాలు సేకరించాలని తెలిపారు.అలాగే బొబ్బిలి మండలంలో కారాడ గ్రామంలో ఎంపీపీ స్కూల్ నందు మధ్యాహ్న భోజన పథకం తనిఖీ చేసిన స్థానిక ఎంపీడీవో మరియు పాఠశాల ఆవరణ , సౌకర్యాలు తనిఖీ చేసి అక్టోబర్ ఆరో తారీఖున జరగబోయే జగనన్న ఆరోగ్య సురక్ష పథకమునకు పాఠశాలను వేదికగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనస్థపంతో పురుగులమందు త్రాగి వ్యక్తి మృతి

బాడంగి. సెప్టెంబర్ 19. మేజర్ న్యూస్:గొల్లాది గ్రామానికి చెందిన రేగు సోములు, వయసు 50 సంవత్సరాలు, తన త్రాగుడు వ్యసనం వలన తన భార్య అయిన పద్మ చిన్న కూతురు ఇంటికి చిలకలూరిపేట వెళ్ళిపోయింది అని పిలిచినా రాలేదని మనస్థాపంతో ఈనెల 18వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు గడ్డిఆసుపత్రికి తీసుకుని వెళ్లారని చికిత్స అనంతరంమెరుగైన చికిత్స ఆసుపత్రికి డాక్టర్ రిఫర్ చేయగాఅక్కడ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం 10 గంటలకు మృతి చెందినట్టుగా మృతుని భార్య పద్మ పిర్యాదు చేయగా ఎస్ ఐ ఆర్ జయంతి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేయడం జరిగిందని ఎస్ ఐ జయంతి విలేకరులకు తెలిపారు.



## పశువులకు వైద్య చికిత్సలు...

వంగర సెప్టెంబర్ 18 (మేజర్ న్యూస్)మండలం శ్రీహరిపురం గ్రామంలో పశువులు వ్యాధుల బారిన బడి చనిపోయిన ఘటన తెలిసింది. ఆ గ్రామానికి డా. వై. ఎస్. ఆర్. డాక్టర్ జయప్రకాష్ ఆధ్వర్యంలో సిబ్బంది శ్రీహరిపురం గ్రామాన్ని సందర్శించి పశువులకు వైద్య చికిత్సలు అందించడం జరిగింది.

## నేడు కొమరాడలో జగనన్నకు చెబుదాం

పార్వతీపురం,సెప్టెంబర్19(మేజర్‌న్యూస్)మండల స్థాయి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చేపడుతున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా నేడు కొమరాడ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సమక్షంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వారి వారి సమస్యలను అర్జీ పెట్టుకునేందుకు వీలుగా ఉదయం 10:30 గంటల నుండి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు అందుబాటులో ఉంటారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.అలాగే అన్ని శాఖల అధికారులు కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు.

## కొనసాగుతున్న టిడిపి రిలే నిరాహార దీక్షలు



సాలూరు సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ జాతీయ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా సాలూరు పట్టణంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ జి సంధ్యారాణి నాయకత్వంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి మంగళవారం ఉదయం వేణుగోపాల స్వామి ఆలయం ఎదురుగా నిమ్మది తిరుపతిరావు టిడిపి పట్టణ అధ్యక్షులు ఏ పరమేశ్వరరావు ఎం శ్యామ్ ముఖి సూర్యనారాయణ గంట భాస్కరరావు రౌతు తిరుపతిరావు సాలూరు పాచిపెంట మొక్కువా మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు నిరాహార దీక్షలు కొనసాగించారు.

## రేపు జాతీయ ఎస్ టి కమిషన్ సభ్యులు రాక

పార్వతీపురం సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్... జాతీయ గిరిజన తెగల (ఎస్ టి) కమిటీ సభ్యులు అనంత నాయక్ రేపు గురువారం జిల్లాకు రానున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ డిడి కే శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు సభ్యులు పార్వతీపురం చేరుకొని అక్కడనుండి బొమ్మ లక్ష్మీపురం మండలం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలికలు) సందర్శిస్తారని పేర్కొన్నారు. అనంతరం మరలా పార్వతీపురం చేరుకుని స్థానికంగా ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలు తనిఖీ చేపడతారని భోజన విరామం అనంతరం గిరిజన సంఘాల నాయకులతో భేటీ అవుతారని తెలిపారు. రాత్రికి పార్వతీపురంలో బస్ చేసి శుక్రవారం ఉదయం 10:30 గంటలకు జిల్లా అధికారులతో సమావేశమై అనంతరం పాడేరు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు.

## ఘనంగా విగ్నేశ్వర పూజలు

సాలూరు,సెప్టెంబర్19(మేజర్ న్యూస్) మండలం పరిధిలో కరివలస గ్రామములో జనసేన మండల కన్వీనర్ గొర్లె జగదీశ్వరరావు దంపతులు సోమవారం సాయంత్రం ఘనంగా విగ్నేశ్వర విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు చేశారు గ్రామ పురోహితుడు ప్రభాకర్ పంతులు సాయిరాం గుడి అర్చకులు వినాయక విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట చేసి వేద మంత్రాలతో పూజలు నిర్వహించారు గ్రామములో బద్రి యువజన సంఘం కుర్రవాళ్ళకు జగదీశ్వరరావు ఆరు అడుగులు వినాయక విగ్రహాన్ని తమ సొంత డబ్బులతో విగ్రహం ఇవ్వడం జరిగింది గంట జగదీశ్వరరావు మర్రి జగదీశ్వరరావు పి ఉమామహేశ్వరరావు పి సోమేశ్వరరావు దండి ఈశ్వరరావు దండి లక్ష్మీనారాయణ పడాల సంతు కమిటీ కుర్రవాళ్ళు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు



## భారీ గణనాధుడికి ప్రత్యేక పూజలు

పార్వతిపురం రూరల,సెప్టెంబర్ 19 ( మేజర్ న్యూస్): మండలంలో గల 30 పంచాయతీలను ఎక్కడా లేనివిధంగా చిన్న బొండపల్లిగ్రామంలో భారీ గణనాధుని ప్రతిమనుప్రతిష్టించారు. వినాయక చవితి సందర్భంగా గ్రామానికి చెందిన బీసీ కాలనీలో ఈ భారీ విఘ్నేశ్వరుని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సుమారు పది అడుగుల భారీ వినాయకుని ప్రతిమను చూసేం దుకు చుట్టుపక్కల గ్రామాల్లో నుంచి పెద్ద సంఖ్య లో భక్తులు తరలివస్తున్నారు . ప్రతి ఏడాది ఆనవాయితీగా,గ్రామంలోని బీసీ కాలనీలో గణపతి నవరాత్రులు నిర్వహిస్తుంటారు. ఇందులో భాగం గానే గ్రామానికి చెందిన యువకులు బిసి కాలనీ పెద్దలు అందరూ కలిసి భారీ వినాయకుడి విగ్రహం ఏర్పాటు చేసి అందరి మనలో పొందుతున్నారు. ఇప్పటికే యువకుల ఆధ్వర్యంలో పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా మండలంలోని పలు వినా యక మండపాలను ఎమ్మెల్యే అలజంగి జోగారావు సందర్శించారు .ఎస్సీ కాలనీలో యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్నేశ్వరునికి ఆయన దర్శించుకునే ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ఓటర్ పునఃశ్చరణ లో కచ్చితత్వం పాటించాలి

**ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా**

పార్వతీపురం,సెప్టెంబర్19(మేజర్ న్యూస్) ఓటరు పునఃశ్చరణ లో భాగంగా అధికారులు శత శాతం కచ్చితత్వం పాటించాలని ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 21 నాటికి ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని అక్టోబర్ 17 నుండి 30 మధ్యలో అభ్యంతరాలు, క్లైంస్ స్వీకరించడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. శాశ్వతంగా గ్రామాలు వదిలిన వారిని, మృతి చెందిన వారిని, డూప్లికేట్ నమోదులపై క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని పెండింగ్లో ఉన్న ఫారం 7,8ల పరిష్కారం మరింత వేగవంతం చేయాలని అన్నారు.



జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి విచారణ ప్రత్యేక పర్యవేక్షణలో చేపడుతున్నామని తెలిపారు. ఎన్నికల నిబంధన వలి ప్రకారం ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. పదిమంది సభ్యుల కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న గృహాలు 3727, జంక్ క్యారెక్టర్ ఉన్న గృహాలు 8009 ఉన్నట్లు గుర్తించి పూర్తిగా విచారణ చేపట్టినట్లు స్పష్టం చేశారు. వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో దశల వారి సమావేశాలు ఏర్పాటు చేసి ఓటర్ లిస్ట్ తయారీకి కచ్చితత్వాన్ని పాటిస్తున్నట్లు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ ప్రభాకర్ రావు, ఆర్వోలు ఐటిడిఏ సీతంపేట పిఓ కల్పనా కుమారి, ఐటీడీఏ పార్వతిపురం పిఓ సి విష్ణు చరణ్, పార్వతిపురం

## గిరిజన గ్రామాల్లో గణపతి బొప్పా మోరియా

సీతంపేట సెప్టెంబర్ 19, (మేజర్‌న్యూస్)గిరిజన గ్రామాల్లో ప్రతీ పల్లె బొజ్జ గణపయ్య ఉత్సవాలు తో అలరాడుతుంది. అవిఘ్నం జరకుండా చూడు తండ్రీ అంటూ ఉండ్రాళ్ళు పెట్టి మొక్కు తీర్చుకుంటామయ్య మనసారా మమ్మల్ని ఆశీర్వాదములతో దీవించయ్య తొండమ ఏ కాదంతయ్యా అంటూ వాడవాడ లా విగ్నేష్ కు పూజలు చేస్తున్నారు. సీతంపేట ఎస్ టి కోలనీ లో దశాబ్ద కాలంగా కదురమ్యంగా ఉత్సవాలు జరపడం ఆనవాయితీ గా వస్తుంది. స్థానిక యూత్ తో పాటు చిన్నా పెద్దా తేడా లేకుండా ఎస్ టి కోలనీ వాసులంతా తలా తమకు తోచింది సాయం చేస్తూ దశాబ్దా కాలంగా గణపతి బొప్పా మోరియా అంటూ నిత్య పూజలు చేస్తుంటారు.ఈ ఏడాది బిడ్డక జీవన్ (రైల్వే )ఉద్యోగి విగ్రహాన్ని సమర్పించారు. మంగళవారం స్థానిక ఎస్ ఐ నీలకంఠ రావు ఎస్ టి కోలనీ వినాయక మండపాన్ని సందర్శించారు. నిమజ్జనం రోజున పాటించాల్సిన నిమందనలును యూత్ కు వివరించారు. ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బందులు కలుగుకుండా మీసలుకోవాలని ఎస్ ఐ నీలకంఠ రావు హితవు పలికారు. అలాగే స్థానిక శివాలయం వద్ద వర్తకసంఘాలు గ్రామ పెద్దలు ప్రత్యేకంగా గణేష్ ని ఏర్పాటుచేశారు. మొత్తం మీద గిరిజన గ్రామాల్లో గణేష్ ఉత్సవాలు జరుకుంటున్నారు.



# సర్వే వివరాలు జెఏఎస్ యాప్లో నమోదు చెయ్యాలి

**డిఐఓ జగన్మోహన్రావు**

మక్కువ,సెప్టెంబరు19(మేజర్ న్యూస్)సర్వే ప్రణాళి కాబద్ధంగా చేపట్టి పూర్తి వివరాలు జెఏఎస్ యాప్ లో నమోదు చెయ్యాలని పార్వతీపురం మన్యం జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి (డిఐఓ) టి జగన్మోహన్రావు అన్నారు. మండలంలోని వెంకటభైరిపురం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష (జెఏఎస్) కార్యక్రమంలో బాగంగా ఇంటింటి ఆరోగ్య సర్వేలను నిర్వహించారు. వైద్య సిబ్బంది ప్రతీ ఇంటి వద్ద చేపడుతున్న ఆరోగ్య పరీక్షలను ఆయన పరిశీలించారు. ఏడు రకాల వైద్య పరీక్షలైన బీపి, షుగరు, రక్తహీనత, యూరిన్ పరీక్షలు, మలేరియా, డెంగ్యూ, కఫం నిర్ధారణ కొరకు అవసరమైన వైద్య పరికరాలను, కిట్లును వైద్య సిబ్బంది వద్ద వున్నవి లేనివి పరిశీలించి, ఆయా ఆరోగ్య సమస్యలని బట్టి వాటిని ఏ విధంగా వినియోగిస్తున్నదీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆరోగ్యశ్రీ యాప్ ను డౌన్లోడ్ చేయించి వాటి ఆవశ్యకతను అందరికీ వివరించాలన్నారు. ఇంటింటా సర్వేలో ఆయన పలువురు వృద్ధులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులపై ఆరా



తీశారు. ఈ నెల 3%వా% వ తేదీ నుండి గ్రామాల్లో ప్రారంభం కానున్న జెఏఎస్ వైద్య శిబిరాల్లో తనిఖీల కొరకు! రోగ నిర్ధారణ ఆధారంగా ముందస్తుగా నిర్దేశించిన టోకెన్ లను గ్రామ సర్పంచ్తో కలసి రోగులకు అందజేసి వైద్య సేవలను గురించి ఆయన వివరించారు. జెఏఎస్ వైద్య శిబిరంలో స్పెషలిస్ట్ వైద్యులతో సహా నలుగురు వైద్యులు ఉంటారని రోగ నిర్ధారణ బట్టి తగిన ఆరోగ్య తనిఖీలు చేపడతారని, అవసరమైన వారికి మెరుగైన చికిత్స కొరకు ఆరోగ్యశ్రీ అనుబంధ ఆసుపత్రులకు రిఫర్ చేస్తారని వివరించారు. అనంతరం ఆయన స్థానిక కూడలి వద్ద గ్రామస్థులకు జెఏఎస్ కార్యక్రమంపై అవగాహన కల్పించి, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరడ వెంకటరత్నం, సెక్రటరీ ఎమ్ శంకరరావు, మాజీ సర్పంచ్ టి రామకృష్ణ, సూపర్ వైజర్స్ నిర్మల, జయగౌడ్, వైద్య సిబ్బంది భారతి, విజయ్ కుమార్, ఆశా కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలు తీర్చడమే మా బాధ్యత

**ఎమ్మెల్యే అలజంగి జోగారావు**

పార్వతీపురం సెప్టెంబర్19(మేజర్‌న్యూస్) నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తూ నియోజకవర్గ పరిధిలో గతంలో ఏ ఎమ్మెల్యే చేపట్టనని కార్యక్రమాలను చేపట్టి తన ప్రత్యేకతను ఇప్పటికే చాటుకున్నారని ప్రజలు యావత్తు ముక్తకంఠంతో అభినందించడం కనిపిస్తుంది. ఒకవైపు పార్టీ ఐ కమాండ్ ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమంలో బిజీగా ఉంటూ మరోవైపు తన వ్యక్తిగత అభిలాష మేరకు సొంత కార్యాచరణ ప్రకటించుకుని ఆ దిశగా నియోజకవర్గ ప్రజల్లో ఎల్లవేళలా ఉంటూ ముందుకు పోతున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు నాకు అన్ని వర్గాల వారి నుండి ప్రశంసలు అందుతుండడం గమనార్హం. అటువంటి కార్యక్రమాల్లో భాగంగా మా అడుగు మీ కోసం అంటూ నియోజకవర్గ నలుమూలల కలిగి తిరుగుతూ ప్రజల అవసరాలను సమస్యలను దగ్గరగా తెలుసుకుని విని వెంటనే పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగా మంగళవారం పట్టణంలోని 22వ వార్డులో మున్సిపల్ చైర్పర్సన్ బోనుగౌరీశ్వరి వైఎస్ఆర్సిపి పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్ జేఏసీ కన్వీనర్ గొర్ల మాధవరావు వార్డు కౌన్సిలర్ బాధ్యులు శ్రీనివాసరావు తదితర నాయకులతో కలిసి వార్డు పర్యటన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా వార్డులో నెలకొన్న అపరిష్కృత వ్యక్తిగత సామాజిక సమస్యలపై దృష్టి సారించి వెనివెంటనే చర్యలకు అధికారులకు సిఫార్సు చేయడం కనిపించింది. అలాగే వార్డులో సిసి రోడ్లు కాలువల నిర్మాణానికి వింతలు ప్రజల నుండి రాగా చర్యలు కోసం ఆదేశాలు జారీ చేయడం జరిగింది.



# వినాయక చవితి రెండో రోజు సందర్భంగా నగరంలో రకరకాల బొమ్మలతో గణనాథుడు
























# అనుమతి లేని నిర్మాణానికి తెర వెనుక సూత్రధారులు ఎవరు ?

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు గుసగుసలా డుతున్నారు. జీవీఎంసీ అధికారులకు లక్షల రూపాయలు చలానాల రూపంలో కడుతూ జీవీఎంసీకి ఆదాయం చూపిస్తున్న సాక్షాత్తు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్పెషల్ టీం తి రు గు తు న్నా ర ని చెప్పుతూ లక్షలాది రూపాయలు చలనాలు కట్టిన బిల్డింగులను క వా ల్చి వే స్తు న్నా గాజువాక పట్టణ ప్రణాళిక అధికారులకు మాత్రం స్థానిక రాజకీయ నాయకులు ప్ర వే ్ర య ం తో కడుతున్న అనుమతి లేని నిర్మాణాలు మాత్రం చిన్న గోడ కూడా కూల గొట్టకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. ఇక్కడ మరో విశేషం ఏమిటంటే గాజువాకలో నిర్మిస్తున్న అనుమతి లేని నిర్మాణాలకు స్థానిక రాజకీయ నాయకులు నుంచి ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని అందువల్లనే మేము అనుమతి లేని నిర్మాణాలను సక్రమంగానే ఉన్నాయని తీర్పులు ఇస్తున్నామని చెప్పడం గమనార్హం . ఈ వార్డులోని పలు అనుమతి లేని నిర్మాణాలు జోరుగా సాగిస్తున్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడంపై ఇటు సచివాలయం ప్లానింగ్ అధికారులను, గాజువాక పట్టణ ప్రణాళిక అధికారుల తీరుపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, జీవీఎంసీ పట్టణ ప్రణాళిక ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఈ వార్డులో నిర్మిస్తున్న అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు





# ఆకట్టుకున్న చంద్రయాన్ వినాయకుడు



**గాజువాక, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** వినాయక నవరాత్రులను ఏకేబీసీ వినాయక నగర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. వినాయక నగర్ ఉడా కాలనీలో ఏకేబిసి యూత్ అధ్యక్షుడు పోలిశెట్టి అనీష్ సమక్షంలో గత 12 సంవత్సరాలు గా వినాయక నవరాత్రులను జరుపుతున్నారు. 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13 సంవత్సరం లోనికి ప్రవేశిస్తున్న సందర్భంగా చంద్రయాన్ 13 అనే వినూత్న కాన్సెప్ట్ తో తయారు చేసిన చంద్రయాన్ 13 వినాయకుడు అక్కడికి విచ్చేసిన చూపర్లను ఎంతగానో ఆకట్టుకుంటుంది. 1976లో సైకిల్ పై ప్రయోగించిన రాకెట్ నుంచి చంద్రయాన్ 2, చంద్రయాన్ 3, లేండర్ ,ప్రజ్ఞాన్ రోవర్ , తదితర వాటిని మూషికం శాస్త్రవేత్తగా పని చేస్తూ ఆదేశాలు జారీ చేసే విధంగా తయారు చేయడం అక్కడికి వచ్చిన ప్రజలు ఈ వినూత్న ఆలోచనతో వినాయకుని తయారుచేసిన యూత్ సభ్యులను అభినందిస్తున్నారు. మొట్టమొదటిసారిగా చంద్రుని దక్షిణ ధ్రువం పై చంద్రయాన్ దిగే విధంగా తయారు చేసి భారతదేశానికి ఎంతో పేరు ప్రఖ్యాతులు సాధించి పెట్టిన శాస్త్రవేత్తలను ఏ విధంగా అభినందిస్తున్నారో అదేవిధంగా చంద్రయాన్ 13 వినాయకుడును తయారుచేసిన ఏకేబీసీ యూత్ సభ్యులను పలువురు అభినందిస్తున్నారు. మొదటిరోజు వినాయకుని గాజువాక వైసిపి ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి,గాజువాక నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కర్ణంరెడ్డి నర్సింగరావు తదితర ప్రముఖులు చంద్రయాన్ 13 వినాయకుని దర్శించుకుని ఏకే బీసీ యూత్ సభ్యులను అభినందించారు. వినాయకుని చూడడానికి వస్తున్న భక్తులకు చంద్రయాన్ 3 చంద్రుని దక్షిణ ధ్రువం పై ఈ విధంగా పనిచేస్తుందో యూత్ సభ్యులు వివరిస్తున్నారు. ఈ సందర్భంగా ఏ కే బి సి యూత్ అధ్యక్షుడు పోలిశెట్టి అనీష్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా వినాయక నవతరాత్రులను ఏర్పాటు చేస్తున్నామని 13 వ సంవత్సరం చంద్రయాన్ 3 అనే అంశమును తీసుకొని దానిని వినూత్న రీతిలో వినాయకుడిని తయారు చేయించి ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గణపతి కి తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు ,హెూమాలతో పాటుగా భారీ అన్న సమారాధన తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏకే బిసి యూత్ కార్యదర్శి పోలిశెట్టి శ్రావణ్, ఆర్గనైజర్లు ధర్మ ,మోహన్, ఇంద్ర, సూర్య, శోభిత్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహార మాసోత్సవాలు



యలమంచిలి సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలో 19వ వార్డు ఎర్రవరం సచివాలయ పరిధిలో గల అంగన్వాడీ 2 కేంద్రంలో మంగళవారం నాడు పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వార్డు కౌన్సిలర్ పిట్టా సత్తిబాబు, కో-అప్షన్ సభ్యులు దూది నర్సింహ మూర్తి పాల్గొని అంగన్వాడీ కార్యకర్తలు ఆ కేంద్రంలో ప్రదర్శించిన వివిధ పదార్థాలును పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సత్తిబాబుమాట్లాడుతూ పోషకాహార విలువలపై గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం ఎంతో శ్రేయస్కరమని, మనం తినే ఆహారంతో పాటు ప్రతిరోజు గుడ్డు పాలు ఆకుకూరలు మెనూ లో ఉండాలని ఐరన్,రక్తం పెరగడానికి మునగాకును 18 రకాలుగా తీసుకోవచ్చని అదేవిధంగా ప్రతిరోజు ఒక నిమ్మకాయ ముక్కని ఆహారంలో తీసుకున్నట్లయితే శరీరానికి కావాల్సిన ఐరన్ ఏర్పడుతుందని మెరుగైన పోషకాహారం, మంచి ఆరోగ్యం, పరిశుభ్రత, చిరుధాన్యాల ప్రాముఖ్యత, రక్తహీనత నివారణ చర్యలు, స్వచ్ఛత, ఇమ్యూనైజేషన్ పై పలు విషయాలను చెప్పారు. ప్రతి అంగన్వాడీ కార్యకర్త ఎప్పటికప్పుడు గర్భిణీ, బాలింతలకు పోషకాహార విలువల ప్రాముఖ్యతను తెలిసేలా బాధ్యతను వహించాలని పేర్కొన్నారు.

# గొట్టివలసలో వైఎస్ఆర్ ఆసరా పింఛన్లు పంపిణీ



గరుగుబిల్లి, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గొ ట్టివలసగ్రామంలో ప్రభుత్వ నూతనంగా మంజూరుచేసిన వైయస్సార్ ఆసరా పెన్షన్లను మండల పరిషత్తు అధ్యక్షులు ఉరిటిరామారావుపంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రామారావు మాట్లాడుతూ పార్టీలకతీతంగాపథకాలను అందించినఘనతముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందనిఅన్నారు. గతంలో ఏ ప్రభుత్వము అందించలేనన్ని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నార న్నారు. అలాంటి నాయకుడు సీఎంగా ఉంటే ప్రతి ఇల్లుసుభిక్షంగా ఉంటుంద న్నారు. ఇచ్చిన మాటకన్నా ఎక్కువ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్న ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో జీ పైడితల్లి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులుబో నుచంద్రశేఖరరావు (చంద్ర) తదితరులుపాల్గొన్నా రు.

# రాజశేఖర్ ను పరామర్శించిన మంత్రి అమర్నాథ్



**గాజువాక, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడిన స్టీల్ ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ ను సోమవారం రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్ నాథ్ పరామర్శించారు. నగరం లోని అరిలోవ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాజశేఖర్ ను కలిసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదం జరగటం దురదుష్టకమని పేర్కొంటూ విచారం వ్యక్తం చేశారు

# గిరిజనులకు తప్పని డోలిమోతలు



డుంబ్రిగుడ, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్: స్వాతంత్రం వచ్చి దశబ్దాలు గడుస్తున్న మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల గిరిజనులకు డోలిమోతలు తప్పడం లేదు. మారుమూల గిరిజన గ్రామాల్లో రోడ్డు సౌకర్యం ఇప్పటివరకు కల్పించకపోవడంతో అనాగరోగ్యానికి గురైన వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలు అందించాలంటే వాహన సౌకర్యం లేక డోలీలతో గిరిజనులు మోసుకెళ్లాల్సిన దారుణమైన పరిస్థితి ఏర్పడుతుంది. ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్న మారుమూల గ్రామాల్లో రోడ్డు సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదు. స్థానిక మండలంలోని గసభ పంచాయతీ సిమిలిగూడ గ్రామానికి చెందిన గెమ్మెలి రమేష్ ( 30) అనారోగ్యానికి గురవ్వడంతో వారి కుటుంబీకులు మంగళవారం డోలి మోతతో మోసుకొని ఆస్పత్రికి మంగళవారం తరలించారు. సిమిలిగూడ గ్రామంలో మట్టి రోడ్డు ప్రస్తుతం నిర్మించారు .అయితే తారు రోడ్డు నిర్మించాలని పలుమార్లు ఆ గ్రామస్తులు ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేశారు .అయినా సరే ఇప్పటివరకు రోడ్డు నిర్మించకపోవడంతో ప్రస్తుతం వర్షాల కారణంగా మట్టి రోడ్డు అంతా బురద నయంగా మారడంతో వాహన రాకపోకలు జరగడం లేదు. దీంతో అనారోగ్యానికి గురైన వ్యాధిగ్రస్తులకు డోలీలతో మోసుకెళ్లాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏడాది ఇటువంటి సంఘటనలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి తారు రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారువెంటనే తారు రోడ్డు నిర్మించాలి:- సిమిలిగూడ గ్రామానికి వెంటనే తారు రోడ్డు నిర్మించాలని గసభ పంచాయతీ మాజీ సర్పంచ్ పి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఆ గ్రామానికి తారు రోడ్డు సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ కు, ఐ టి డి ఏ పి ఓ కు ,ఎమ్మెల్యే కు, ఇంజనీరింగ్ అధికారులకు వినతి పత్రాలు అందజేసిన ఇప్పటివరకు రోడ్డు నిర్మించడం లేదని చెప్పారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ గ్రామంలోని అమాయక గిరిజనులు సకాలంలో వైద్య సేవలు అందాక ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిమిలిగూడ గ్రామానికి ఆనుకుని శిరస్స గుడ గ్రామంలో 60 మంది గిరిజనులు ఉన్నారని, ఒడిస్సా బోర్డర్ కావడంతో అభివృద్ధికి వారు దూరంగా ఉన్నారని చెప్పారు . ఆ గ్రామంలో జలుబు దగ్గు జ్వరం వంటి లక్షణాలతో గిరిజన బాధపడుతున్నారన్నారు. తక్షణమే ఆ గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించి వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జీ మోహన్దాస్ గ్రామస్తులు వి శుక్ర తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన



**పాయకరావుపేట, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పాయకరావుపేట నందమూరి కల్చరల్ యూత్ గౌరవ అధ్యక్షుడు చింతకాయల రాంబాబు ఆధ్వర్యంలో నందమూరి అభిమానులు,టిడిపి నాయకులు కార్యకర్తలు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చింతకాయల రాంబాబు మాట్లాడుతూ తమ నాయకుడు చంద్రబాబు నాయుడిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, బొంది కాశీ విశ్వనాథం, పల్లా విలియం కేరి, చల్ల కొండ రమేష్, భాస్కర్ చౌదరి, జూరెడ్డి ప్రసాద్, దువ్వ శ్రీనివాస్, వేములపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య సేవలు అందుతున్న తీరుపై సమీక్ష



**మునగపాక, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** పెరుగుతున్న జనాభా అనుగుణంగా అందుతున్న వైద్య సేవలను సమీక్షేందుకు డాక్టర్ ఎడ్ల రమణ, శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ ద్వారా సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా మునగపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా అందుతున్న వైద్య సేవలు, ప్రజలకు ఏ మేరకు వైద్య సేవలు అందుతున్నాయి, ఈ విషయాలపై వైద్య సిబ్బందిని రోగులను ప్రశ్నించి సమాచారం రాబట్టారు. స్థానిక వైద్యాధికారులు డాక్టర్ విమలగిరి దుర్గా ప్రవల్లిక డిపిఓ జగదీష్ సిహెచ్ఓ దేవయానిలు వారికి వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ డాక్టర్ లూసీ కార్డిలియా, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ మురళీధర్, డిటిసి ఓ డాక్టర్ కిషోర్ కుమార్, జిల్లా గణాంక అధికారి రామచంద్రరావు, పర్యవేక్షకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాలు లో
# సందడి చేసిన పంచకర్ల రమేష్ బాబు



**సబ్బవరం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** జనసేన నేత, పెందుర్తి మాజీ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు సబ్బవరం మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన గణేష్ ఉత్సవాల్లో పాల్గొని అభిమానులకు ఆనందాన్ని పంచారు. ముందుగా ఆయన సబ్బవరం దరి జోడుగుళ్లు వద్ద నున్న వరసిద్ధి వినాయకుడి దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం వంగలి మరియు నాయనమ్మ పాలెం లో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ ఉత్సవాలు లో పాల్గొన్నారు. వంగలి కి చెందిన జెట్టి బంగారయ్య వరలక్ష్మి ల కుమారుడు స్థానిక జనసేన నేత జెట్టి లీలా ప్రసాద్ ఆహ్వానం మేరకు అక్కడికి వెళ్లి రామాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి లీల ప్రసాద్ ఆర్థిక సహాయం తో ఏర్పాటు చేసిన వెండి కిరీటం, తోరణాలు స్వామి కి బహుకరించారు. కాగా పంచకర్ల వస్తున్నారు అని తెలుసుకున్న ఆయన వెళ్తున్న ప్రతి చోట అభిమానులు పెద్దయెత్తున తరలిరావడం, వచ్చిన వారందరితో పంచకర్ల ఆప్యాయంగా పలకరింపిపులు రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తోంది.ఇక్కడ కార్యక్రమాలు ముగించుకుని పెందుర్తి మండలంలోని చింతల ఆగ్రహారం పయమయ్యారు పంచకర్ల రమేష్ బాబు. ఈ కార్యక్రమంలో పంచకర్ల వెంట జనసేన నాయకులు ఇందల వెంకట రమణ ,బలిరెడ్డి అప్పారావు, బోదువలస ఎంపీటీసీ ఉగ్గిన రాము లక్ష్మి, కంచిపటి రాంబాబు, కర్రి అప్పారావు, గండి దుర్గా ప్రసాద్, గొర్లి అప్పలనాయుడు, కనకరాజు, గల్లా అప్పలరాజు, జెట్టి శ్యాముల్, వాసు నవీన్, జగదీష్ పొట్నూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# రావలమ్మపాలెంలో జగనన్న సురక్ష

## - మంచి కార్యక్రమం అన్న సర్పంచి, వైస్ ఎంపీపీ



**సబ్బవరం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలంలోని రావలమ్మ పాలెం లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సబ్బవరపు నారాయణ మూర్తి, వైస్ ఎమ్ పి పి చొక్కాకుల గోవింద్ లు పాల్గొన్నారు.కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, ప్రజలకు అత్యంత చేరువుగా వైద్య సౌకర్యాలు అందించేందుకు సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమం 15 రోజులు వరకు వరకు కొనసాగుతుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యులు, వైద్య సిబ్బంది ఇంటింటికి వచ్చి సర్వేచేసి వారి వారి ఆరోగ్య విషయంలో వివరాలు ను సేకరిస్తారన్నారు.వ్యాదులకు సంభందించి వైద్య సౌకర్యాలు అందజేస్తారు అని, శాస్త్ర చికిత్సలు గాని వ్యాధి స్థాయిని బట్టి మెరుగైన వైద్యంకోసం ఇతర ఆస్పత్రిలకు సిఫార్సు చేసి వైద్య సౌకర్యాలు అందజేస్తారన్నారు.కార్యక్రమంలో జిల్లా వి ఆర్ ఓ సంఘ అధ్యక్షులు సబ్బవరపు త్రినాధ రామకాసు,మాజీ ఎమ్ పి పి సబ్బవరపు ముత్యాల నాయుడు, మాజీ సర్పంచ్ సబ్బవరపు దేముడు,ఉప సర్పంచ్ గొర్లి అప్పలనాయుడు, సచివాలయం కన్వీనర్ గొర్లి ఈనాయుడు, వార్డు సభ్యులు మెడపురెడ్డి పైడి తల్లి, సెక్రటరీ రవి, ఏ ఎన్ ఎమ్ దేవకి, గృహసారధులు వాలంటీర్లు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడు నిర్దోషిగా బయటికి రావాలని సింహాచలంలో పూజలు



**మునగపాక, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పై పెట్టినఅక్రమ కేసుల నుండి నిర్దోషిగా బయటకు రావాలనిమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో సింహాచలం అప్పన్న స్వామిని పూజించడానికి వెళ్లారు. టీడీపీజాతీయ పార్టీ ఆదేశాల మేరకు దైవదర్శన యాత్రలో భాగంగా సింహాచలంలో శ్రీ నరసింహ స్వామి దర్శనంకు వెళ్లి పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, మునగపాక మండల టిడిపి అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్చార్జీలు మొల్లేటి సత్యనారాయణ, కే వీర రాజశేఖర్, కాండ్రేగుల నాయుడు, పొలమరశెట్టి మురళి, ఎల్లపు శ్రవణ్ కుమార్, కాండ్రేగుల నూక అప్పారావు, కాండ్రేగుల నాగేంద్ర, పాలిపినీ అప్పారావు, పి రాజు నాయుడు,పి నాగు తదితరులు సింహాచలం దైవ దర్శనానికి వెళ్లి, అనంతరం ఆలయ ప్రాంగణంలో మోకాళ్లపై నిలబడి చంద్రబాబునాయుడును తక్షణమే విడుదల విడుదల అయ్యేలాచూడాలని సింహాచల అప్పన్న స్వామికి ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు.

## సమరసత ఆధ్వర్యంలో
# బాల సంస్కార కేంద్రాలు ప్రారంభోత్సవం



**మునగపాక, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ నిధులతో సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం జరిగిన దేవాలయాలవద్ద వినాయకచవితిని పురస్కరించుకొని బాల వికాస సంస్కార కేంద్రాలు ప్రారంభోత్సవాలు ఘనంగా జరిగాయి. మునగపాక మండలం మెలిపాక ఎస్సీ కాలనీ రామాలయంలోనూ, చూచుకొండ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలోనూ, తిమ్మరాజుపేట మరిడిమాంబ గుడిలోనూ ఈ బాల సంస్కార కేంద్రాలు ప్రారంభోత్సవం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉత్తరాంధ్ర జోనల్ ధర్మ ప్రచారక్ ఆడారి గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 364 కేంద్రాలు ప్రారంభోత్సవం జరుగుతున్నాయని ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల్లో 100 కేంద్రాలుఎస్సీఎస్టీకాలనీలో నిర్మాణం జరిగిన దేవాలయాల్లో ఈ కేంద్రాలు ప్రారంభోత్సవం చేయడం జరిగింది అన్నారు. విద్యార్థి దశ నుండి మంచి సంస్కారం అలవాడేందుకు, దేశభక్తి, దైవభక్తి పెంపొందించేందుకు ఈ కేంద్రాలు ఉపయోగపడతాయని, ఈ కేంద్రాల నిర్వహించే మాతాజీలకు ఆచార్యులకు రెండు రోజులపాటు ద్వారకా తిరుమల లో శిక్షణ ఇచ్చి నైపుణ్యాన్ని పెంపొందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ప్రముఖ పోతు రంగారావు, మునగపాక మండల కన్వీనర్ ఆడారి లక్ష్మణరావు, అనకాపల్లి జిల్లా బాల వికాస్ సహకన్వీనర్ అచ్చియ్యనాయుడు, సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ కొల్లి అప్పారావు, అర్చకులు సత్తార్ కాళి, గోపి, ఈశ్వరరావు, మాతాజీలు హేమలత, మాధురి, దేవి, ఆలయ కమిటీ వారు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్రీడలలో గనపర్తి విద్యార్థుల ప్రతిభ



**మునగపాక, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో గల డావెన్సీ ఇంటర్నేషనల్ పాఠశాలలో మూడు రోజుల పాటు జరిగిన మండల స్థాయి క్రీడా పోటీల్లో గణపర్తి పాఠశాల విద్యార్థులు క్రీడలలో ప్రతిభ చూపించి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ పోటీల్లో గణపర్తి పాఠశాలకుచెందిన విద్యార్థులు కబడ్డీ సీనియర్లు ప్రథమ స్థానం, కబడ్డీ జూనియర్ లు ద్వితీయ స్థానంసాధించారు.వాలీబాల్ సీనియర్ విభాగంలో బాలికలు ప్రథమ స్థానం, వాలీబాల్ జూనియర్ విభాగంలో బాలురు ద్వితీయ స్థానం సాధించారు.అథ్లెటిక్స్ లో 100 మీటర్ల పరుగు పందెంలో సీనియర్స్ విభాగంలో కే హిమబిందు ప్రథమ స్థానం,వంద మీటర్ల జూనియర్స్ విభాగంలో బి రమ్య ద్వితీయ స్థానం 200 మీటర్ల పరుగుపందెంలో తృతీయ స్థానం సాధించారు. యోగాలో జూనియర్స్ విభాగంలో తృతీయ స్థానం సాధించారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం విజయలక్ష్మి వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్ సత్య శ్రీనివాస్ అభినందించారు.

# పెరటి తోటల పెంపకం ద్వారా ఆదాయం: ఎంపీపీ మల్ల జయలక్ష్మి

మునగపాక, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్: పెరటి తోటల పెంపకం ద్వారా మహిళలకు తాజా కూరగాయలు లభించడంతోపాటు ఆదాయం కూడా పెంచుకోవచ్చని ఎంపీపీ మల్ల జయలక్ష్మి సూచించారు. వెలుగు కార్యాలయంలో మంగళవారం డ్వాక్రా మహిళలకు కూరగాయలు విత్తనాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని మల్ల జయలక్ష్మి ప్రారంభించారు. ఈ పథకం గురించి వెలుగు ఏపీఎం కొండమ్మ తెలియజేస్తూ 10 రకాల కూరగాయల విత్తనాలను సరఫరా చేయడంజరుగుతుందన్నారు. హైదరాబాద్ కల్లుడి నుండి రప్పించిన ఈ విత్తనాలనుఒక్కొక్క ప్యాకెట్ ఆరు రూపాయలు చొప్పున, 10 ప్యాకెట్లు కలిపి 60 రూపాయలకు పంపిణీ



చేయడం జరుగుతుందన్నారు. డ్వాక్రా మహిళలకు 500 ప్యాకెట్లు పంపిణీ చేయడానికి సిద్ధం చేశామని వెలుగు ఏపీఎం కొండమ్మ తెలిపారు.

# రైలు, రోడ్డు మార్గాలకు భూ సేకరణ పూర్తి చేయాలి

**ఇన్ చార్జ్ కలెక్టర్ ఎం. నవీన్ అధికారులకు ఆదేశం**

శ్రీకాకుళం,సెప్టెంబర్,19: మూలపేట పోర్టుకు రైలు, రోడ్డు మార్గాలకు సంబంధించి భూ సేకరణ పూర్తి చేయాలని ఇన్ చార్జ్ జిల్లా కలెక్టర్ ఎం.నవీన్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో మూలపేట పోర్టు రైలు, రోడ్డు మార్గాలకు సంబంధించి భూ సేకరణ పై ఆయన టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ తో సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే ట్రాక్ కు సంబంధించి భూ సేకరణ వివరాలు అందించాలని సంతబొమ్మాళి తహసీల్దార్ ను ఆదేశించగా సంతబొమ్మాళి మండలంలో రైల్వే ట్రాక్ వేసేందుకు భూ సేకరణ రాజపురం, కూర్మనాదపురం, పోతు నాయుడుపేట, హేమాలపేట, కాశీపురం, కోటపాడు 79.45 ఎకరాలు సిద్ధంగా ఉందని తహసీల్దార్



చలమయ్య వివరించారు. టెక్కలి మండలంలో రోడ్డు కు సంబంధించి రఘునాదపురం భూములను సత్వరమే పోర్టు వారికి అప్పగించాలని టెక్కలి తహసీల్దార్ కు ఆదేశించారు. బన్నువాడ, వేముల వాడ, మోదుగువలస భూముల్లో రైతులు ఎవరు ఉన్నారనే వివరాలు తక్షణమే అందించా లన్నారు. ఈ గ్రామాలకు అవార్డు పెండింగ్ లో ఉందని ఆ వివరాలు శుక్రవారం నాటికి పంపాలని టెక్కలి తహసీల్దార్ ప్రవళిక ప్రియ ను ఆదేశించారు. ఈ సమావేశంలో సంతబొమ్మాళి, టెక్కలి తహసీల్దార్లు చలమయ్య, ప్రవళిక ప్రియ, భూ సేకరణ సెక్షన్ పర్యవేక్షకులు జియల్ ఈ శ్రీనివాసరావు, ఈ సెక్షన్ విభాగం పర్యవేక్షకులు డి. రామమూర్తి, మారిటైం బోర్డు ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి త్రాగునీరు అందివ్వడమే లక్ష్యం-ఎంఎల్ఏ

హిరమండలం(మేజర్‌న్యూస్): ప్రతి ఇంటికి త్రాగునీరు అందెవడమే లక్ష్యం అని పాతపట్నం శాసనసభ్యులు రెడ్డి శాంతి అన్నారు. మంగళవారం అవలంగి గ్రామం వద్ద జల జీవన్ మిషన్ పథకంలో ఇంటింటికి త్రాగు నిలిచే పరికరాలను ఆమె పరిశీలించారు. అనంతరం ఆర్డబ్ల్యుఎ%ఎ%స్ అధికారులతో సమీక్ష నిర్వహించి



పనులు వేగవంతం చేయాలని, వీలైనంత వేగంగా ప్రతి ఇంటికి తాగు నీరిచ్చే కార్యక్రమం చేపట్టాలని ఆమె అన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధులు ఎక్కువగా ఉందనే దృష్ట్యా త్రాగునీరు అందించేందుకు వంశధార రిజర్వాయర్ నుంచి 750 కోట్ల రూపాయలతో త్రాగునీటి పథకం త్వరలో ప్రారంభం ఇప్పుడు నకు సిద్ధంగా ఉందన్నారు.అందులో భాగంగానే పాతపట్నం నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సుమారు 260 కోట్ల రూపాయలతో త్రాగు నిరిచేందుకు చర్యలు చేపడుతున్నారు అన్నారు ఇప్పటి అన్ని మండలాలకు మెటీరియల్స్ సిద్ధం చేయడం జరిగిందన్నారు. హి ర మండలంనకు 39 గ్రామాలకు 42 బోర్ల ద్వారా 2300 పైపులకు సుమారు నాలుగు కోట్ల 15 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి త్రాగునీరు అందించడం జరుగుతుందన్నారు. సీఎం అపర భగీరథుడని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లవి, మండల వైసీపీ నాయకులు మీసాల రామకృష్ణ, చిన్నారావు, ఆర్డబ్ల్యుఎస్ డీఈ మధుసూదన్ రావు, జేఈ సాగర్, పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# ప్రభుత్వం ఆధారాలను ప్రజల ముందు ఉంచాలి

**సారవకోట మండలం టిడిపి అధ్యక్షులు కత్తిరి**

సారవకోట (మేజర్ న్యూస్)సెప్టెంబర్19శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సిమెన్స్,డిజైన్ టెక్ పేరుతో 371 కోట్లకు అవినీతికి పాల్పడ్డారని సిఐడి ఆరోపించి వారిని జైలుకు పంపడం అక్రమం అని సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ విమర్శలు గుప్పించారురాష్ట్ర ప్రభుత్వమేమో 371 కోట్ల అవినీతి జరిగిందని,సిఐడి చీఫ్ సంజయ్ మాత్రం 271 కోట్ల అవినీతి జరిగిందని 52 కోట్లకు సిమెన్స్, డిజైన్ టెక్ దగ్గర సాఫ్ట్ వేర్ కొన్నారని రకరకాలుగా తప్పుడు కథలు చెబుతున్నారన్నారు. గతంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ కంపెనీలతో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను చేపట్టుటకు తే:28-05-23దిన న ట్రై పార్టీ అగ్రిమెంట్ చేసుకొ నన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీలో ఉన్నారా లేదా? వీరి పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నారా లేదా? ఈ ప్రోగ్రాంకు అప్పటి క్యాబినెట్ తీర్మానం జరిగిందా లేదా? అసెంబ్లీలో తీర్మానం చేశారా లేదా? మరి అవినీతి జరిగి ఉంటే 2015 లో మొదలుపెడితే 2019 వరకు మీరు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు కదా మరి అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదు.అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 34 పాలిటెక్నిక్ కాలేజీలలో,6 ఇంజనీరింగ్ కాలేజీల్లో మొత్తం40 సెంటర్లలో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కు విద్యార్థులకు 2,13,000 మందికి ట్రైనింగ్ ఇచ్చిన విషయం అబద్దమా ? అందులో ఇడుపులపాయలో ఉన్న %×××% కాలేజీ కూడా ఒకటని ఆరోజున వారి పేర్లు,ఆధార్ నెంబర్లు,మొబైల్ నెంబర్లు అన్ని ప్రభుత్వం దగ్గర ఉన్నాయి కదా,ఆ వివరాలు ప్రభుత్వం దగ్గర ఉన్నవా



లేదా? లేదా వారు అబద్ధాలు చెబుతున్నారా? ఆ లిస్టు ప్రకారం ఆ ట్రైనింగ్ సెంటర్ల కెళ్ళి వాస్తవాలు తెలుసుకుని ప్రజలకు వివరించాలి .రూ.371 కోట్ల అవినీతి జరిగిందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెబుతున్నారు. కాబట్టి సిఐడి అరెస్ట్ చేసిందని చెబుతున్నారు. ప్రభుత్వం దగ్గర ఉన్న యంత్రాంగం ద్వారా ఈ డబ్బు ప్రభుత్వ ఖజానా నుండి ఎవరెవరికి వెళ్ళింది చివరకు ఎవరి దగ్గర చేరింది షెల్ కంపెనీలు చేరింది అంటున్నారు కదా ఏ షెల్ కంపెనీకి చేరింది ఏ బ్యాంక్ అకౌంట్ లో చేరింది అన్న వివరాలు ప్రభుత్వం సేకరించలేదా?సిఐడి సేకరించలేదా? ఈ వివరాలన్నీ సేకరించి ప్రజలకు తెలియజేయాలిఈ స్కిల్ డెవలప్మెంట్ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని మెచ్చుకుంటూ కేంద్ర ప్రభుత్వం 2020లో అవార్డు ఇచ్చారు కదా! మరి ఆ అవార్డు తీసుకున్నప్పుడు అవినీతి జరిగిందని మీకు తెలియదా సైకో రెడ్డి ఒకవైపు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏ సంస్థ అయితే అగ్రిమెంట్ చేసుకొని విద్యార్థులకి ట్రైనింగ్ సౌకర్యం కల్పించిందో ఆ సిమెన్స్ కంపెనీ అప్పటి యండి సుమన్ బోస్ ఢిల్లీలో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఎటువంటి అవినీతి జరగ లేదని కుండబద్దలు కొట్టారు. వారు మాట్లాడుతూ నా మీద రెండేళ్లుగా ఎంత వత్తిడి చేశారో నాకే తెలుసు అని అన్నారు.అవినీతి జరిగి ఉంటే అది ప్రభుత్వం సొమ్ము.దోషులను కచ్చితంగా శిక్షించాల్సిందే. లేదా విద్యార్థులకు నిజంగా ట్రైనింగ్ ఇచ్చి ఉండి వారు దానివలన లబ్ధి పొంది ఉద్యోగాలు పొంది ఉంటే దానికి ప్రభుత్వ సమాధానం చెప్పాలి. ఈ విషయాలన్నీ నిజంగా ప్రజలకు తెలియాలంటే అఖిలపక్ష కమిటీ వేయండి.వాస్తవ వివరాలన్నీ అఖిలపక్ష కమిటీ ద్వారా ప్రజలకు తెలిస్తే ఎవరు దోషులో, దొంగలో, ఎవరు అబద్ధాలు చెప్పారో ,ఎవరు అవినీతి చేశారో, ఎవరు ప్రలోభాలకు లొంగి లేని కేసులు బనాయించి చట్ట,రాజ్యాంగ వ్యతిరేకంగా చేశారో ప్రజలు నిర్ణయం చేసుకుంటారు. ఈ పనిని అంతటినీ వైకాపా రాష్ట్ర ప్రభుత్వం ఛాలెంజ్ గా తీసుకొని నిజాలు నిగ్గు తేల్చాలని సవాల్ చేసిన సారవకోట మండలం టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ.

# న్యూఢిల్లీ లో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద అరెస్ట్ కు నిరసన



శ్రీకాకుళం మేజర్ న్యూస్ సెప్టెంబర్ 18:న్యూఢిల్లీ పార్లమెంట్ లో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ కేసుల్లో అరెస్ట్ కు నిరసన తేయలసేసిన శ్రీ నారా లోకేష్ గారు, పార్లమెంట్ సభ్యులు మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు.

# గడప గడపకు మన ప్రభుత్వం విజయవంతం



జలుమూరు మేజర్ న్యూస్ సెప్టెంబర్ 19:జలుమూరు మండలం లిఅంధవరం సచివాలయంలి పరిధి లిగంగన్న పేట, జోగులపేట గ్రామాలలోలి ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి లిముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ గారులి హాజరయ్యారు. ఈసందర్భంగా ఇంటింటికీ తిరిగి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయన్న లేదా అన్న విషయాన్ని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే లిగ్రామంలో ఉన్న పలు సమస్యలను గడప గడప కు మన ప్రభుత్వం నిధులతో పరిష్కరించడం జరుగుతుందనిలి వీరు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలుమూరు మండలం లివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలులి పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరా ద్వారా ల్యాండ్ సర్వే



హిరమండలం(మేజర్‌న్యూస్): హిరమండలం రెవిన్యూ పరిధిలో డ్రోన్ కెమెరాల ద్వారా ల్యాండ్ సర్వే మంగళవారం భూ సర్వే నిర్వహించారు. బి మురళీమోహన్, ఉప తాసిల్దార్ రామారావు ఆధ్వర్యంలో జగనన్న భూ హక్కు సర్వే మొదటి విడత ప్రారంభించినట్లు తెలిపారు ఈ సర్వే అనంతరం గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి నువ్వు యజమానుల ద్వారా సరైన పత్రాలు సేకరించి హద్దులు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే శ్యామల రావు పలువు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష క్రింద కంటి పరీక్షలు



కొత్తూరు సెప్టెంబర్19(మేజర్ న్యూస్) మండలం లోనిమాతల జడ్ పి హైస్కూల్ లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం క్రింద మంగళవారం అప్తాలమిక్ అది కారి ఇప్పిలి జానకిరామయ్య అద్వర్యంలో కంటి పరీక్షలునిర్వహించారు. 156 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 9మంది విద్యార్థులకు దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించారు.వీరికి త్వరలో జగనన్న ఆరోగ్యసురక్ష క్రింద ఉచితంగా కంటి అద్దాలు అందజేయ నున్నట్లు జానకిరామయ్య వెల్లడించారు. 27 మందికిసాధారణ కంటి జబ్బులు ఉన్నట్లు వెళ్ళడైనట్లు ఆయన తెలిపారు. వీరికి అవసరమైన మందులుఇచ్చినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా విద్యార్థిదశలో కంటి జబ్బులు గూర్చి తీసుకోవాల్సిన జాగ్రత్తలుతెలియజేశారు. ఈ కార్యక్రమం పాఠశాల హెచ్ యంబి వి రమణ పర్యవేక్షణ నిర్వహించగా పాఠశాల టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీధర్ బాలకృష్ణమృతి పార్టీకితీరనలోటు-ధర్మాన కృష్ణ దాస్

పోలాకి,మేజర్‌న్యూస్: మండలంలో అంపలాం గ్రామంలో ఇటీవల గ్రామానికి చెందిన వైసిపి పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ నల్లన శ్రీధర్ బాలకృష్ణ నాయుడు అకాల మృతి వైసిపి పార్టీకి తీరని లోటని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు కనితి కృష్ణారావు ఆర్ త్రినాధరావు మంగళవారం మండల నాయకులతో కృష్ణదాస్ వారి కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిరు.



# వైసీపీ పార్టీ లో 3సంవత్సరాలు పూర్తిచేసుకున్న వాసుపల్లి

విశాఖపట్నం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లిగణేష్ కుమార్ గారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి జాయిన్ అయ్యి ముచ్చటగా మూడు సంవత్సరాలు పూర్తిచేసుకుని నాలుగవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 35వార్డు అధ్యక్షులు అలుపన కనకరెడ్డి ఆధ్వర్యంలో ముందుగా ఎమ్మెల్యే గారికి శాలువాతో సన్మానించి గజమాలతో సత్కరించి, తదుపరి ఎమ్మెల్యే గారితో భారీ కేక్ కట్ చేయించి, కార్యకర్తలు అందరకు స్వీట్లు పంచిపెట్టి అనంతరం వృద్ధులకు పేద మహిళలకు చీరలు పంచిపెట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమమును ఉద్దేశించి కనకరెడ్డి మాట్లాడుతూ రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో వాసుపల్లి గణేష్ కుమార్ గారిని ఈ యొక్క దక్షిణ నియోజకవర్గం లో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా చూడాలని కోరుకుంటూ అలాగే నియోజకవర్గంలో ఉన్న ప్రతి నాయకుడు కార్యకర్తలు కష్టపడి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ గారిని భారీ మెజార్టీతో గెలిపించుకొని మన ప్రియతమ నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి బహుమతిగా ఇవ్వాలని కనకారెడ్డి



కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35 వార్డు సీనియర్ నాయకులు, జి మూర్తి (207) కన్వీనర్, రంగాల రవికుమార్ (209) కన్వీనర్, షిమ్మ పుష్ప (205) కన్వీనర్, మల్ల రమాదేవి (206) కన్వీనర్, మరియు మల్లా వెంకట విజయ్, కె గంగాధర్, గండి బోయిన రమణ, పి రాంబాబు, పి రమణమ్మ, పి వినోద్, ఏ సంతోష్ కుమార్ రెడ్డి, నగేష్,రాము, గృహ సారథులు తదితరులు పాల్గొన్నా

## మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొడుతున్న బీజేపీ

### సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి



విశాఖపట్నం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశంలో ప్రాంతాలు, రాష్ట్రాలు వారిగా ప్రజల మధ్య మతపరమైన భావోద్వేగాలను రెచ్చ గొట్టడానికి ప్రయత్నాలు చేస్తోందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి ఆరోపించారు. మంగళవారం ఆర్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సీపీఐ విశాఖ జిల్లా సమితి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం దేశ, రాష్ట్ర రాజకీయ రిపోర్టును వెల్లడించారు. కేంద్రంలో ఇండియా కూటమి ఏర్పాటుతో బీజేపీ నాయకత్వంలో వణుకు ప్రారంభం అయ్యిందని, ఈ నేపధ్యంలోనే ఇండియా పేరును భారత్ గా మార్చాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. దేశంలో నరేంద్రమోదీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడమే కూటమి ప్రధాన లక్ష్యమని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్ వ్యక్తులకు ఊడిగం చేస్తోందని విమర్శించారు. ఇటీవల జరిగిన జీ 20 సమావేశాల ఆధారంగా మోదీ తన వ్యక్తిగత ఇమేజ్ను పెంచుకోవాలని చూసినా అదేమీ జరుగలేదని పేర్కొంటూ ఇటీవల జరిగిన పరిణామాలను వివరించారుఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రేరేపతంతోనే మాజీ ముఖ్యమంత్రి అరెస్టు చేశారని కేంద్రం సహాయం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఒక్కరోజు కూడా మనుగడ సాగించలేదని విమర్శించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు తో పాటు పలువురు జిల్లా కార్యవర్గ, సమితి సభ్యులు పాల్గొన్నారు

## 20న తాపేశ్వరం లడ్డూ వేలం



విశాఖపట్నం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:పీఅండ్‌టీ కాలనీ సమీప స్మార్ట్ ఇన్ గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన సంకర హర వినాయక వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఏటా ఖైరతాబాద్ వినాయకుడికి మహా లడ్డూ ప్రసాదం అందజేస్తున్న తాపేశ్వరం సురుచి స్వీట్స్ నుంచి ఇక్కడకు కూడా 11కేజీల లడ్డూను తెప్పించారు. ఈ నెల 20న సాయంత్రం లడ్డూ ప్రసాదాన్ని వేలం వేయనున్నారు. వేలం ద్వారా వచ్చిన మొత్తంతో పేదలకు అన్న సంతర్పణ కార్యక్రమం చేపట్టనున్నట్టు ఉత్సవ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు

## పూజలందుకుంటున్న 'ఈవీఎం' గణనాథుడు!

### 25ఏళ్లగా 'యువ సేవ' హరి సందేశాలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:25ఏళ్ల తరబడి వివిధ రూపాల్లో గణనాథుడ్ని మండపాల్లో ఏర్పాటు చేస్తున్న యువ సేవ ఫౌండేషన్ హరి ఈ సారి మరో వినూత్న రూపానికి శ్రీకారం చుట్టారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా బాధ్యతగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలనే సందేశమిస్తూ 'ఈవీఎం' వినాయకుడ్ని ఏర్పాటు చేశారు. తాటిచెట్లపాలెం లోని వాసుదేవనగర్‌లో ఏర్పాటైన ఈ గణనాథుడు ఘనంగా పూజలందుకుంటున్నాడు. వచ్చే ఎన్నికల్లో మంచి నాయకుడ్ని ఎన్నుకోండం టూ మూషికాలు చెబుతున్నట్టు, పోలింగ్ బూత్ వద్ద గుర్తింపు కార్డుతో వేచిచూస్తున్నట్టు, బటన్ నొక్కగానే అభ్యర్థి పేరు, గుర్తు, పార్టీ పేరు వచ్చేటట్టు, ఆదిదేవుడు వినాయకుడే మా అధినాయకుడని అర్థం వచ్చేలా ఏర్పాటు చేసిన రూపాలు అందర్నీ ఆకట్టుకుంటున్నాయి. గతేడాది ప్లాస్టిక్ నిషేధంపై వినాయకుడి రూపంలో జనాన్ని చైతన్యం చేసిన యువ సేవ అధినేత పీలా హరి ఈ యేడాది కంట్రోల్ యూనిట్, ఓటర్ల జాబితా తదితర అంశాల్ని గుర్తు చేసి వినాయకుడు, మూషికాల ప్రతిమల్ని ఏర్పాటు చేశారు. వీటిని చూసిన వారంతా హరికి అభినందనలు చెబుతున్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో 'సేవా పక్వాడా'

### ఏపీలో 15రోజుల పాటు విస్తృత కార్యక్రమాలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:కేంద్రప్రభుత్వం సూచనల మేరకు ఏపీ రెడ్ క్రాస్ 'సేవా పక్వాడా'2023కింద పలు సేవా కార్యక్రమాల్ని ప్రారంభించింది. ప్రధాని మోదీ పుట్టినరోజు, గాంధీ జయంతి నేపధ్యంలో దేశవ్యాప్తంగా ఆరోగ్యం, విద్య, పారిశుధ్యంపై కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అన్ని రాష్ట్రాల్లోనూ 15రోజుల పాటు రెడ్ క్రాస్ కూడా పలు కార్యక్రమాల్ని చేపట్టింది. ఏపీలోని 26జిల్లాల్లో బాలల సంరక్షణ కేంద్రాల్లోని అనాథల కోసం రక్తంపై అవగాహన కల్పించడం, హెల్త్ చెకప్, ఒరల్ హైజీన్‌పై చైతన్యం కల్పించడం వంటివి నిర్వహించనుంది. ఈ సందర్భంగా ఏపీ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ ఎ.శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలపై రెడ్ క్రాస్ అనుక్షణం దృష్టి సారిస్తుందన్నారు. అత్యవసర సమయాల్లో ఉపయోగపడేలా కనీసం 10లక్షలమందిని వలంటీర్లను తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఏపీ రెడ్ క్రాస్ సంస్థ ప్రధాన కార్యదర్శి ఏకే ఫరీదా తెలిపారు. 15రోజుల్లో ఏపీ వ్యాప్తంగా 18రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ల ద్వారా 64బ్లడ్ కలెక్షన్ శిబిరాలు నిర్వహిస్తున్నామని, 50అవగాహనా సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని, ఈ 15రోజుల్లో సేకరించిన రక్తంలో 30శాతం పేద రోగుల కోసం ప్రభుత్వాస్పత్రులకు అందజేస్తామని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు, ప్రాజెక్టుల ఏపీ కోఆర్డినేటర్ బీవీఎస్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

## జిల్లా కోర్టు మెయిన్ గేట్ వద్ద నేను సైతం బాబు కోసం అంటూ న్యాయవాదులు ధర్నా




విశాఖపట్నం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మీద తప్పుడు కేసులు బనాయించి అక్రమ అరెస్టు చేసిన నేపథ్యంలో విశాఖపట్నం జిల్లా కోర్టు మెయిన్ గేట్ వద్ద నేను సైతం బాబు కోసం అంటూ న్యాయవాదులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భముగా రాష్ట్ర టీడీపీ లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పి ఎస్ నాయుడు మాట్లాడుతూ ప్రజా స్వామ్యం లో ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలను అరెస్ట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని, అక్రమంగా అరెస్ట్ చేసిన చంద్రబాబు ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎస్ వి రమణ, సవిలి సతీష్ కుమార్, ఎన్ వి సుమన్, బి రాజశేఖర్, డి దుర్గ ప్రసాద్, డి నరేష్ కుమార్, కె అప్పల నాయుడు, పి కిరణ్ కుమార్, ఎస్ రమేష్ కుమార్, కృష్ణ మూర్తి, వర ప్రసాద్, బాలాజీ, సత్యనారాయణ, ఏ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల కోరుతూ 'టీడీపీ' లేఖలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు క్షేమంగా తిరిగి రావాలని కోరుకుంటూ టీడీపీ వర్గాలు మంగళవారం కూడా తమ ఆందోళనను కొనసాగించాయి. విశాఖలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జి విజయ్‌బాబు సందర్శించి, ఆ సెంటర్ లక్ష్యాలు, ఉన్నతిని కార్యకర్తలతో పాటు రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కుట్టా కార్తీక్, జిల్లా పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి వైవీవీ ఆదినారాయణతో సహ కార్యకర్తలకు వివరించారు. అదే విధంగా చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ గంటా ఆదేశాల మేరకు విజయ్ బాబు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. గంటా ఇంటి వద్దకు వీరంతా చేరుకుని కార్యకర్తలతో కలిసి చంద్రబాబు త్వరగా విడుదల కావాలని, దేవుడి దయతో ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ చంద్రబాబు నాయుడుకు లేఖలు రాసి రిజిస్టర్ పోస్టులో వాటిని పంపించారు. కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా అన్నసంతర్పణ



విశాఖపట్నం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:నగరంలోని కోస్తా మత్స్యకారుల చిరువ్యాపారుల సంక్షేమ సంఘం సోమవారం 800మంది పేదలకు అన్న సంతర్పణ చేసింది. వినాయక చవితి సందర్భంగా బీచ్‌రోడ్డులోని ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద తొలుత సభ్యులంతా వినాయక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 'లీడర్' ఎడిటర్, రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తి చేతుల మీదుగా అన్న సంతర్పణ కార్యక్రమం ప్రారంభించారు. ఆ తర్వాత దేవుడ్ని కాసేపు ఊరేగించి అనంతరం నిమజ్జనం చేయించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, శ్రీటౌన్ సీఐ కోరాడ రామారావు తదితరులు విచ్చేసి నిర్వాహకుల సేవల్ని కొనియాడారు. కార్యక్రమంలో 'విండీస్' నాగేశ్వరరావు, ఫణిరాజ్ స్వామి, 37వ వార్డు మాజీ అధ్యక్షులు కాసారపు వాసు, సాయి సిద్ధార్థ హోటల్స్ ప్రతినిధి శ్రీనివాస్, సామాజిక వేత్త, ఒలిశెట్టి సత్య మెమోరియల్ సంస్థ అధ్యక్షుడు ఒలిశెట్టి గురునాథ్, మత్స్య కారుల సంఘం కార్యదర్శి స్వామి బాబు, సీహెచ్ శివ, టి.పోలరాజు, వెంకటేష్, సంతోష్, మహాలక్ష్మి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.